క్లుప్తంగా

ఓటర్ దరఖాస్తుల పరిశీలన



కోస్గి: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో పేర్లు నమోదుచేసుకున్న ఓటర్ల దరఖాస్తులను మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 142, 150 పోలింగ్ కేంద్రాల పరిధిలోని దరఖాస్తులను ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. తప్పులు లేని నూతన ఓటర్ల జాబితా తయారిలో భాగంగా వివరాలు పరిశీలించినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది హన్మంతు, నర్సింహులు బీఎల్ఓలు పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ

మాగనూర్: మత్స్య అభివృద్ధి పథకం ద్వారా చేపపిల్లల పంపిణీని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సర్పంచ్‌రాజు, ఎంపీపీ శ్యామలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచ్ రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం మత్స్య శాఖ అభివృద్ధికోసం ప్రతి సంవత్సరం వందశాతం రాయితీపై చేపపిల్లలను సరఫరా చేస్తుందన్నారు. ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండలానికి సంబంధించి 6.63 లక్షల చేపపిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధికోసం నిరంతరం కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్రీవర్ధన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ



దామరగిద్ద: మండలంలోని ఉద్మల్‌గిద్ద ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానికుడు దాత రఘుపాల్ మంగళవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ మేరకు.. పాఠశాల హెచ్‌ఎం అంబరీష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించేలా తనవంతుగా క్రీడాదుస్తులను అందించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు వెంకటయ్య, నరేష్, సంజీవ్, రాజు, బస్వరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



ఊట్కూరు: మండలంలోని బిజ్వార్‌లోని బీజేపీ, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన సుమారు 30మంది కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హతీరాంకు ఘనసన్మానం



నారాయణపేట: సివిల్ సప్లయ్ డీఎం హతిరాం జగిత్యాలకు బదిలీ కావడంతో ఆయనను మంగళవారం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు జాన్‌సుధాకర్, వేణుగోపాల్, రాణాప్రతాప్, గోవిందరాజు, శ్రీనివాస్, రషీద్, కృష్ణమచారి పాల్గొన్నారు.

వైద్యాధికారులను నియమించండి

కృష్ణా:నియోజకవర్గంలోని ఆస్పత్రులకు వైద్యాధికారులను నియమించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్, జాతీయకౌన్సిల్ సభ్యుడు అమర్‌కుమార్ దీక్షిత్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల స్టంట్‌లో భాగంగా మంత్రి హరీష్‌రావు కొత్త ఆస్పత్రులకు శంకుస్థాపనలు చేయడానికి వస్తున్నారని ఆరోపించారు. మొదట ఉన్నవాటికి వైద్యులు లేరని, కొత్తవాటిని నిర్మించేందుకు ఉత్సాహం చూపడం ఏమిటని అన్నారు. మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వైద్యులను నియమించాలన్నారు. సమావేశంలో శ్రీనివాసులు, నర్సప్ప, రాఘవేంద్ర, మజ్జిగ సురేష్,మాజీ సర్పంచ్ డీకే కిష్టప్ప ఉన్నారు.

ఘనంగా ఆజాదిక అమృతోత్సవాలు

మరికల్: కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆజాదిక అమృతోత్సవ మేరి దేస్, మేరి మట్టి కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు చిన్న, చిన్న కుండాల్లో మట్టిని నింపి జాతీయ పతకాలతో భారత్‌మాతకు జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, హెచ్‌ఎం దత్తాత్రి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



ఏర్పాట్లను సమీక్షిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కోస్గి: నూతనంగా నిర్మించిన 50 పడకల ప్రభుత్వాస్పత్రి భవనంతోపాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, మద్దూర్ సలీం, మ్యాకలరాజేష్, నాయకులు కోడగంటి హరి, వెంకట్, నర్సింహులు, సీఐ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: బుధవారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రాంభోత్సవాలు చేసేందుకు మక్తల్‌కు మంత్రి హరీష్‌రావు వస్తున్న సందర్భంగా మంగళవారం బహిరంగ సభఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. అన్ని మండాలలకు చెందిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రధాని మాట నిలబెట్టుకోవాలి



నిరసన ర్యాలీ చేస్తున్న ఏఐపీకేఎస్ నాయకులు

నారాయణపేట: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను నిరసిస్తూ ఏడాది పాటు ఢిల్లీ నడిబోడ్డున జరిగిన రైతాంగ పోరాటం దేశ వ్యాప్తంగా ఉద్యమంగా మారడంతో ప్రధాన మంత్రి మోదీ పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగా తెచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఏడాది పాటు జరిగిన ఉద్యమ ఫలితంగా ప్రధాని మోదీ దిగొచ్చి చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ రైతాంగ పోరాటంలో లికింపూర్‌కేర్‌లో కేంద్ర మంత్రి ఆశిస్ మిశ్ర కుమారుడు జరిపిన దాడిలో చనిపోయిన నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి కాశప్ప, నాయకులు హన్మంతు, మల్లేశ్, గోపాల్ పాల్గొన్నారు.

ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో బ్లాక్ డే

కేంద్ర ప్రభుత్వం మోదీ రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మద్దతు ధరలు గ్యారంటీ చట్టం తేవాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బ్లాక్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, రైతు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు కాశీనాథ్, యాదగిరి, హాజీమాలంగ్, నరసింహా, వెంకట్‌రాములు, సాయికుమార్ పాల్గొన్నారు.

దామరగిద్ద: ప్రధాని మోదీ నల్లా చట్టాల రద్దుచేసి మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవాని ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో శివకుమార్, హన్మంతు, సర్పంచ్ లాలప్ప, ప్రకాష్, మల్లేష్ పాల్గొన్నారు.

వాడవాడలో ఎగిరిన గులాబీ జెండా



బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట: స్థానిక మున్సిపాలిటీలోని ఒకటో వార్డు నుంచి పదోవార్డు వరకు మంగళవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాడ, వాడకు జెండా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ మమేకమై ఆత్మీయ సందేశమిస్తూ ముందుకు సాగడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందెఅనసూయ, పార్టీ నాయకులు విజయ్‌సాగర్, గందె చంద్రకాంత్, చెన్నారెడ్డి, శ్రీపాద్, ప్రతాప్‌రెడ్డి, బండిశివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



పార్టీజెండాను ఆవిష్కరిస్తున్న శ్రీహరి

మరికల్: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని కన్మనూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.. మక్తల్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు జనం ఆకర్శితులవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌ఐ కోర్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, వీరన్న, కృష్ణయ్య, సిద్దార్ధ రెడ్డి, అంజిరెడ్డి, రామకృష్ణ, సత్యన్న, రాజు, చెన్నయ్య, రఘు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు చెత్తడబ్బాలు అందజేత



చెత్తడబ్బాలను అందజేస్తున్న సభ్యులు

మరికల్: యువక మండలి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ గోవర్ధన్ చేతుల మీదుగా చెత్తడబ్బాలను అందజేశారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణలో చెత్తచెదారం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతోనే పాఠశాల యాజమాన్యానికి పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. హెచ్‌ఎం దత్తత్రీ, శేఖర్, చెన్నయ్య, ప్రశాంత్, రఫీ, మల్లేష్, రఘు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను నిలదీసిన గ్రామస్తులు

నారాయణపేట రూరల్: నిజమైన లబ్ధిదారులకు కాకుండా డబ్బులు ఇచ్చిన వారికి ప్రభుత్వ పథకాల్లో చోటు కల్పించి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ సర్పంచ్ ఇంటికి వెళ్లి గ్రామస్తులు నిలదీసిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని ఎక్లాస్‌పూర్‌కు ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు 10 యూనిట్లు, గృహలక్ష్మి 15 యూనిట్లు మంజూరయ్యాయి. అయితే మంగళవారం పంచాయతీలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన కొందరు పథకాలను నిజమైన లబ్ధిదారులకు కాకుండా డబ్బులిచ్చిన వారి పేర్లు జాబితాలో చేర్చడం సరికాదన్నారు. అక్కడే ఉన్న సర్పంచ్ భర్తతోపాటు ఎంపీటీసీ సభ్యుడు కలగచేసుకుని ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేసుకుని నష్టపోయామని.. డబ్బులు ఇచ్చిన వారికి పథకాలు అమ్ముకున్నాం.. ఏం చేసుకుంటారో చేసుకోండి.. అంటూ బెదిరించారు. దీనికి తోడు ప్రభుత్వరంగ సంస్థలో పనిచేస్తున్న ఓ వ్యక్తి కుటుంబానికి రెండు పథకాల్లో చోటు కల్పించగా, కుమారుడికి దళితబంధు మంజూరు చేయడంతోపాటు తల్లికి గృహలక్ష్మి జాబితాలో చేర్చడంపై తీవ్ర చర్చ జరుగుతుంది. అయితే వీరి నుంచి గ్రామ ప్రజాప్రతినిధులు రూ.3 లక్షలు డిమాండ్ చేసినట్లు పుకార్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అర్హత కలిగి దరఖాస్తు చేసుకుని జాబితాలో పేర్లు లేనివారు మంగళవారం రాత్రి సర్పంచ్ ఇంటికి వెళ్లి నిలదీసినట్లు తెలిసింది. అక్కడే ఉన్న గ్రామ పెద్దలు కలుగచేసుకుని ఉదయం మాట్లాడుకుందామంటూ వారిని సముదాయించి పంపినట్లు సమాచారం.

సర్పంచ్‌పై గ్రామస్తుల ఫిర్యాదు



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మద్దూరు: మండలంలోని ఖాజీపూర్‌కు చెందిన సర్పంచ్ వీరారెడ్డి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, గ్రామానికి చెందిన వారు భీమ్‌రాజ్, సాయప్ప, బాల్‌రాజ్, సాయప్ప, కృష్ణయ్య మంగళవారం ఎంపీఓ విజయలక్ష్మికి ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వేనం. 62లోని ప్రభుత్వ భూమిని తనకు కావాల్సిన వ్యక్తులకు భూమిని ప్లాట్లుగా విభజించి అమ్ముతున్నాడని, క్రీడా ప్రాంగణానికి వేసిన సీసీరోడ్డును వదలకుండా ప్లాట్‌చేసి అమ్ముకుంటున్నారన్నారు. దీనిపై విచారణ చేసి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని వినతి



కోస్గి: ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండల పరిధిలోని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బుధవారం కోస్గిలో మంత్రిహరీష్‌రావు పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యేను సమ్మెలో ఉన్న ఆశకార్యకర్తలు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్వాతి, సాయమ్మ, లక్ష్మీ, రాధా, జరీనా తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు రూ. 18వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మెచేశారు. ఈ మేరకు.. మండల కన్వీనర్ గోవింద్‌రాజ్ మాట్లాడుతూ.. ఆశాకార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం కర్ని డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గోవింద్‌రాజు, ఇందిర, అనిత, యశోద, శాంతమ్మ, గోవిందమ్మ, పార్వతమ్మ, అమీనా, అనురాధ, వెంకటమ్మ, లక్ష్మి, స్వప్న, లక్ష్మి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మక్తల్: మిషన్‌భగీరథ కార్మికుల పెండింగ్‌వేతనాలు వెంటనే చెల్లించాలని స్థానిక తహసీల్దార్ సువర్ణరాకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. కార్మికుల శ్రమకు తగిన ఫలితం లేకుండాపోయిందని, ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. కార్మికులకు వేతనాలు చెల్లించకుంటే ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, ఆంజనేయులు, సత్యనారాయణ, రమేష్‌రావు, రాజు, లక్ష్మణ్‌రావు, శ్రీనివాసులు, రవికుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట



నారాయణపేట రూరల్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏర్పాటుచేసిన క్రీడాప్రాంగణాల్లో క్రీడా కిట్‌లను జాజాపూర్‌లో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పంపిణీ చేయగా, క్యాంప్ కార్యాలయంలో ఎంపీపీ మిగిలిన 27జీపీలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆటలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూరిరాములు, నాయకులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటయ్య, సూపరింటెండెంట్ శోభారాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

కృష్ణా: మక్తల్ పట్టణంలో బుధవారం మంత్రి హరీష్‌రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంగా బహిరంగ సభకు మండలంలోని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు విజప్పగౌడ, శివరాజ్‌పాటీల్ విజ్ఞప్తి చేశారు. శివప్ప, గజ్జి ఆంజనేయులు, రమేష్, మహాదేవ్, శంకర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల తర్వాతే బదిలీలు చేపట్టాలి



మాట్లాడుతున్న తపస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్

కోస్గి: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండానే బదిలీలు చేపట్టడం సరికాదని, పదోన్నతులు ఇచ్చిన తర్వాతనే సాధారణ బదిలీలు చేపట్టాలని తపస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేళ్లుగా పదోన్నతులు లేక ఎందరో ఉపాధ్యాయులు నష్టపోయారన్నారు. పదోన్నతులు కల్పిస్తున్నామని ఆశ చూపిన ప్రభుత్వం మాటమార్చి బదిలీలు చేపడతామనడం సరికాదన్నారు. మధ్యంతర భృతిని కనీసం 20 శాతం, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను ప్రకటించాలని డిమాండ్‌చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉపాధ్యాయుల కృషిని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలిపారు. ఇందులో తపస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అంజిలయ్య, వెంకటేష్, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయం



ప్లాస్టిక్ కవర్లు ఏరివేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

నారాయణపేట రూరల్: పర్యావరణాన్ని కలుషితం చేసి జీవ మనగడకే ప్రశ్నార్థకంగా తయారవుతున్న ప్లాస్టిక్ భూతాన్ని పూర్తిగా అంతం చేయడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని ప్రిన్సిపాల్ రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మంగళవారం ప్రజలకు ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం బారంబావిలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి శంకర్, క్యాడెట్లు అంజలి, కేశవరెడ్డి, ఉసేనప్ప, మహాదేవి, లత పాల్గొన్నారు.

అర్హులకు గృహలక్ష్మి వర్తింపజేయాలి



ఎంపీఓకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మాగనూర్: మండలంలోని అమ్మపల్లిలో అర్హులకు గృహలక్ష్మి వర్తింపజేయాలని అమ్మపల్లి గ్రామస్తులు మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశా రు. అనంతరం ఎంపీఓ జైపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొందరికి పూర్తిగా ఇల్లులేకుండా ఉన్నారని, అటువంటి వారిని కాదని ఉన్నావారికి మళ్లీ గృహలక్ష్మి పథకం ఎంపిక చేయడం ఎంతవరకు సరైందన్నారు. జాబితాపై సంబంధిత అధికారులు విచారణచేసి నిజమైన అర్హులకు ఇళ్లుమంజూరు చేయాలన్నారు. కృష్ణయ్య, శివకుమార్, వెంకటప్ప, తిమ్మప్ప, గోవిందమ్మ పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఊట్కూర్‌లో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట: మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం జిల్లా కేంద్రంలో బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ.. బిల్లులు గత తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉండడంతో మధ్యాహ్నభోజన కార్మికులు అప్పుల్లో కూరు కుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వెంకటయ్య, రవి కుమార్, యాదమ్మ, వెంకటమ్మ, బాలమణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కోస్గి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. మంగళవారం పట్టణంలో బిక్షాటన చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నామమాత్రపు వేతనాలతో పనిచేసిన భోజన కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించి ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పద్మమ్మ, సుబేరా బేగం, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో భవనం ఎదుట కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది యశ్వంత్‌కు వినతిపత్రం అందించారు. భారతమ్మ, నర్మద, ప్రతాప్‌రెడ్డి, అనిత, పార్వతమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

మరికల్: మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండలంలోని వారు బిక్షటన చేశారు. ఈమేరకు.. సంఘం మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. అదేవిధంగా కార్మికుల సమ్మె ఉండటంతో ఇతర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు మంగళవారం ఇంటినుంచి టిఫ్ఫిన్ బాక్స్‌లను తెచ్చుకొని పాఠశాల ఆవరణలో భోజనం చేశారు. అరుణ, అంజిలమ్మ, భాగ్యమ్మ, శివనీల, లక్ష్మి, ఆంజనేయులు, పాతిమాబేగం పాల్గొన్నారు.

ఐఆర్ ప్రకటనపై నల్లబ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న రెడ్డప్ప




నారాయణపేటలో..

నారాయణపేట రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో రోజులనుంచి ఆశగా ఎదురుచూస్తున్న మధ్యంతర భృతిని 5శాతం ప్రకటించి అవమాన పర్చారని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప విమర్శించారు. మంగళవారం మండలంలోని బొమ్మన్‌పాడు జెడ్పీస్కూల్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. మూడు డీఏలు పెండింగ్‌లో పెట్టుకుని కంటితుడుపు చర్యగా ఐఆర్‌ను ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదని తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి హెచ్చరించారు. అదేవిధంగా పీఆర్‌సీ – 2023పై అధ్యాయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేయడంపై రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషకుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఐఆర్ 5 శాతం ప్రకటించడంపై తీవ్ర నిరాశ నెలకొందని, 15శాతానికి తగ్గకుండా ఇవ్వాలని కోరారు. మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్, పట్టణంలోని గ్రౌండ్‌స్కూల్ ఆవరణలో టీచర్లతో కలిసి ప్లకార్డులు పట్టుకుని, నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వాల్యానాయక్, రాములు, శ్రీకాంత్, ప్రసాద్, అనిత, చందన, కనకప్ప, వేణుగోపాల్, కిశోక్, విశ్వనాథ్, భానుప్రకాష్, మాధవి, నిర్మల, కుర్మయ్య, శ్రీదేవి, బాలకృష్ణ, మనోహర్‌గౌడ్, సత్యనారాయణ, తిరుపతిరెడ్డి, బస్వరాజు, వెంకట్రాములు పాల్గొన్నారు.

మాగనూర్: ప్రభుత్వం మధ్యంతరభృతిని 5శాతం ప్రకటించడాన్ని యూఎస్‌పీసీ తీవ్రంగా ఖండిస్తుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు సూర్యచంద్ర, వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్వాట్ జెడ్పీ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి, విజయశ్రీ, లక్ష్మణ్ నాయక్, హారిక, అనిత, స్వరూప, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం ఉపాధ్యాయులకు 20శాతం మధ్యాంతరబృతిని ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహా డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నపొర్ల పాఠశాలలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, జగన్నాథ్‌రావు, భాస్కర్, శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

మద్దూరు: మండలంలోని రెనివట్ల, మోమినాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. రెనివట్లకు చెందిన అశోక్, మాజీ సర్పంచ్ గోవింద్ పాండుగౌడ్, శేఖర్‌గౌడ్, జనార్దన్, నర్సింహ, మైనోద్దీన్, లాలు, అన్వర్, జమలోద్దీన్, కనకప్ప, నారాయణ, రాములు, వీరితోపాటు మరికొంత మంది పార్టీలో చేరారు. నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి హయంలోని అభివృద్ధి జరిగిందని మళ్లీ రేవంత్‌రెడ్డిని గెలిపించడానికి పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, రఘుపతిరెడ్డి, నర్సింహ, తిరుపతిరెడ్డి,రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకర గుంతను సరిచేయాలి



కృష్ణా: ప్రతి నిత్యం వేలాది వాహనాలు తిరిగే టైరోడ్డులోని చౌరస్తాలో బీటీరోడ్డు కుంగిపోయి పెద్దగుంత ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు పలుమార్లు రాత్రి సమయాల్లో ప్రమాదాలకు గురయ్యారు. ప్రమాదం జరగముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.